ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 08 జూన్, 2024 | పేజీలు : 4




అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు

# ఒక్క నిమిషం నిబంధన వర్తిస్తుంది

రేపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 పరీక్ష

ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా హాల్లోకి అనుమతించబడవు

జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే

**ప్రజాపక్షం/భువనగిరి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేపు నిర్వహిస్తున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో ఒక నిమిషం నిబంధన వర్తిస్తుందని, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాల్లోకి అనుమతించబడవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయము 10.30 గంటల నుండి మద్యాహ్నం 01.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, పరీక్ష కేంద్రము లోనికి ప్రవేశించడానికి ఉదయము 09.00 గంటల నుండి 10.00 గంటల వరకు అనుమతి ఉంటుందని, ఉదయం 10.00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైననూ పరీక్ష హాలు లోనికి అనుమతించబడరని, పరీక్ష కేంద్రము మెయిన్ గేట్ ఉదయం 10.00 గం.లకు మూసివేయబడుతుందన్నారు. పరీక్ష కేంద్రాల గురించి, హాల్ టికెట్ డౌన్ లోడ్ గురించి జిల్లా స్థాయి హెల్ప్ లైన్ నెం. 8331997006, 8331997037 సంప్రదించాలని, హాల్ టికెట్‌ను http://www.tspsc.gov.in వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని, హాల్ టికెట్‌ను ఏ4 పేపర్ నందు ప్రింట్ తీసుకోవాలని తెలిపారు. హాల్ టికెట్లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి లేటెస్ట్ ఒరిజినల్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోను అతికించాలని, అభ్యర్దులు పరీక్షహాలుకు హాల్ టికెట్ తో పాటుగా ఆధార్ కార్డు, పాస్ పోర్ట్, పాన్ కార్డ్, ఓటరు ఐడి కార్డు, ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి మరియు బ్లూ/ బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని, ఒకవేళ హాల్ టికెట్ లో ఫోటో సరిగా ముద్రణ కాకపోయినా, లేదా కనిపించనట్లయితే అభ్యర్థి గెజిటెడ్ అధికారి అభ్యర్ది చివరగా చదివిన సంస్థ ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన మూడు (3) పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను, అండర్‌టేకింగ్ ఫామ్ (టిఎస్‌పిఎస్‌సి వెబ్‌సైట్లో అందుబాటులో ఉన్న ఫార్మాట్) తో పాటుగా తీసుకురావాలి. అట్టి ఫోటోలు, అండర్టేకింగ్ ఫామ్‌ను పరీక్ష హాల్ లోని ఇన్విజిలేటర్‌కు సమర్పించినట్లయితే అభ్యర్థి పరీక్షకు అనుమతించబడతారని, లేనట్లయితే అభ్యర్దిని పరీక్ష హాల్ లోకి అనుమతించబడరని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్ళేందుకు అనుమతించబడరని, పరీక్ష హాలును వదలి వెళ్ళే ముందు, అభ్యర్థి ఓఎంఆర్ ఆన్సర్ షీట్‌ను ఇన్విజిలేటర్‌కు అందజేయాలని, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్ ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుండి బయటకు అనుమతించబడరని, అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్‌ను ఇవ్వకపోతే వారి ఓఎంఆర్ ఆన్సర్ షీట్ మూల్యాంకనం చేయబడదని తెలిపారు. చేతులకు మెహంది, టాటూలతో పరీక్షకు వెళ్ళకూడదని, ఒకవేళ ఉంటే బయోమెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్ పడకపోవచ్చునని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్దులు షూస్, సాక్స్ ధరించరాదని, కేవలము చెప్పులు మాత్రమే ధరించాలని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్దికి ఒకవేళ చేతులు లేకపోతే సహాయకులు కావాలి అని ముందుగానే దరఖాస్తు చేసినవారికి మాత్రమే పరీక్ష కేంద్రము వారు స్క్రైబ్ ను ఇస్తారని, అనుమతి లేకుండా ఎవరూ సహాయకులను తీసుకురాకూడదని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా కేంద్రం యొక్క ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలని కోరారు. పరీక్ష కేంద్రములోకి వాటర్ బాటిల్ అనుమతించరని, పరీక్ష కేంద్రం వారే త్రాగు నీటి సౌకర్యము కల్పిస్తారని, పరీక్ష కేంద్రములోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైలు ఫోన్ లు, కాలిక్యులేటర్లు, చేతి గడియారాలు, హాండ్ బ్యాగ్ లు, బ్లూటూత్ డివైస్ లు, పెన్ డ్రైవ్ లు, రైటింగ్ ప్యాడ్ లు, తెల్ల కాగితాలు అనుమతించబడవని, పరీక్ష కేంద్రము వద్ద వస్తువులు భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లోక్ రూమ్, స్టోరేజీ సౌకర్యం కల్పించలేదని, కాబట్టి అభ్యర్డులు ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం, సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంటకు హెచ్చరిక బెల్ మోగించబడుతుందన్నారు. అభ్యర్డులు ఇట్టి సూచనలు పాటిస్తూ పరీక్షలో జవాబులు వ్రాసి ఉత్తీర్ణులు కావాలని అన్నారు.



## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువుల పంపిణీ చేయాలి

వానాకాలం సాగుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువుల పంపిణీ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన వ్యవసాయ అధికారులతో వానాకాలం సాగుకు సంబంధించి కావలసిన విత్తనాలు, ఎరువుల సరఫరా, పంపిణీపై సమీక్షించారు. జిల్లాలో 2 లక్షల 85 వేల ఎకరాలలో వరి పంట, ఒక లక్షా 35 వేల ఎకరాలలో పత్తి పంట, 8500 ఎకరాలలో కంది పంట, 22,350 ఎకరాలలో ఇతర పంటల సాగు అంచనా వున్నందున అందుకు సంబంధించి పక్కా కార్యాచరణతో విత్తనాలు అందించాలని, అలాగే జూలై, ఆగష్టు మాసాలలో ఎరువుల అవసరం ఎక్కువ వుంటున్నందున రైతులకు ఇబ్బందులు లేకుండా ముందే కాలవసిన ఎరువులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు 78,884 పత్తి విత్తనాల పాకెట్స్ అమ్మడం జరిగిందని, 73,744 పత్తి విత్తనాల ప్యాకెట్స్ అందుబాటులో ఉన్నాయని, అలాగే ఎరువులకు సంబంధించి 3449 మెట్రిక్ టన్నుల యూరియా, 710 మెట్రిక్ టన్నుల డిఎపి, 2665 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 251 మెట్రిక్ టన్నుల పొటాష్, 120 మెట్రిక్ టన్నుల సూపర్ ఫాస్ఫేట్ అందుబాటులో ఉన్నాయని, క్షేత్రస్థాయిలో రైతులకు విత్తనాల కొనుగోళ్లపై అవగాహన కలిగించాలని, రైతులు లైసెన్స్ డీలర్ల వద్ద మాత్రమే కొనాలని, అందుకు సంబంధించి బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని, బిల్లులు, విత్తన ప్యాకెట్ల కవర్లు సీజన్ వరకు భద్రపరచుకొనేలా అవగాహన కలిగించాలని, అలాగే అంతర పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. విత్తన డీలర్ల షాపులలో రిజిష్టర్లు తనిఖీ చేయాలని, ప్రతి రోజూ జరిగే స్టాక్, అమ్మకాల వివరాలను పరిశీలించాలని, రైతులకు సహాయకారిగా క్షేత్రస్థాయిలో సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా మార్క్ ఫెడ్ అధికారి జ్యోతి, వ్యవసాయశాఖ ఎడిఎలు దేవ్ సింగ్, వెంకటేశ్వరరావు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.




అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం




గంధమల్ల రిజర్వాయర్ ద్వారా తాగు, సాగునీరు అందించాలి

## అంగన్వాడీ కేంద్రంలో బడిబాట

**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండల కేంద్రంలోని కొండూరు అంగన్వాడీ కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలకు అంగన్వాడి టీచర్ రాకొండ శోభ అన్నారు. ఈ సంవత్సరం ఎల్కేజీ, యూకేజీ, బుక్స్, ఆటపాటలతో విద్యా ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ఉంటుందని అమ్మ ఒడిని మరిపించేందుకు పిల్లల మా బాధ్యత ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో చిన్నారుల తల్లులు , చిన్నారులు ఉన్నారు.

## ధర్మయ్య కుటుంబానికి డిసిసి పరామర్శ



**ప్రజాపక్షం/వేములపల్లి :** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దైద ధర్మయ్య గత రాత్రి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ధర్మయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ రావు ఎల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పుట్టల కొమ్ము వెంకన్న, మత్స్యా సహకార సంఘం చైర్మన్ పందిరి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు బొంగరాల వినోద్ మండల పార్టీ నాయకులు బండి మహేందర్రెడ్డి దైదగిరి, కోట సైదులు మాతంగి చంటి దైద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలు గడిచినా కెసిఆర్ లోగో తొలగించని వైనం..




**ప్రజాపక్షం/మునుగోడు :** మునుగోడు నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చి ఆరు నెలలు గడుస్తున్న అధికారులు మాత్రం ఇంకా కెసిఆర్ ప్రభుత్వంలో పనిచేస్తున్నట్లు కనబడుతుంది. వివరాల్లోకెళ్తే.. మునుగోడు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ లోగోతో ఉన్న ఫ్లెక్సీ దర్శనమిస్తుంది. ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు ఈఫ్లెక్సీని చూసి ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు మేల్కొని కెసిఆర్ ఫ్లెక్సీని తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు



**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కిషన్ ఆధ్వర్యంలో దేవరకొండ ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా శుక్రవారం చందంపేట మండలంలోని మూనావత్‌తండా, కాట్రావత్‌తండా లలో దాడులు నిర్వహించి 5 లీటర్ల సారా, 500 లీటర్ల బెల్లం పానకంను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నల్లబెల్లం, పటిక వంటి నాటుసారా తయారీకి అవసరమైన ముడి సరుకు తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ. నర్సింహా, వీరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు రెండుపూటల హాజరును ఉపసంహరించుకోవాలి



**ప్రజాపక్షం/పెద్ద అడిశర్లపల్లి :** ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు రెండు పూటల హాజరు దినాన్ని ఉపసంహరించుకొని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా పిఏపల్లి మండలం పోల్కంపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీలో కూలీలు చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక రాష్ట్రాలలో కరువు కాటకాలో అల్లాడుతున్న ప్రజలకు ఉపాధి కల్పించేందుకు నాడు యుపిఏ ప్రభుత్వంపై కమ్యూనిస్టులు పోరాటాలు చేసి ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలో గత పదేళ్లుగా అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, మళ్లీ అధికారం చేపట్టిందని ఉపాధి హామీని పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రమాదముందన్నారు. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు పనులు చేసే చోట మౌలిక వసతులు టెంటు, మంచినీరు, పనిముట్లు, మెడికల్ కిట్లు అందించాలన్నారు. ప్రతి కూలీకి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని ప్రతి ఏటా రెండు లక్షల అరవై వేల కోట్ల రూపాయల కేటాయించాలని పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సక్రు నాయక్, డి.వెంకటయ్య,కే. వెంకటయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హోటల్స్, రెస్టారెంట్లను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ మండల కేంద్రంలోని పలు హోటల్స్, రెస్టారెంట్లపై జిల్లా ఇంచార్జ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి స్వాతి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా అపరిశుభ్రంగా ఉన్న వంట గదులను పరిశీలించి వారికి నోటీసులు అందజేశారు. స్టోర్ రూమ్ లో 5 వేల రూపాయల విలువగల ఎక్స్పైడ్ ప్రొడక్ట్స్ ను తొలగించారు. అదేవిధంగా రంగులు కలిపిన ఆహార పదార్థాలను సాస్ బాటిల్లను పెరుగు, అల్లము లాంటి పదార్థాలను అనుమానించి అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కి పంపించారు. రిపోర్ట్స్ కల్తీ అని తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా హోటలలో అపరిశుభ్రత కలిగిన కల్తీ ఆహారం విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడేవారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇకపై తరచుగా ఆకస్మిక దాడులు కొనసాగుతాయని విక్రయదారులు ముఖ్యంగా హోటల్స్ నడిపేవారు ప్రజలకు నాణ్యమైన కల్తీ లేని ఆహారాన్ని అందించాలని లేనిచో వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** బడి బాటలో భాగంగా శుక్రవారం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. నూతనంగా అనుమతి వచ్చిన కిచెన్ షెడ్‌ను పరిశీలించారు. తరగతి అదనపు గదుల కోసం స్థలం పరిశీలించి, మంచినీరు, టాయిలెట్‌ల శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయునికి హామీ ఇచ్చారు.

## రైలుకు ఎదురు వెళ్లి యువకుడి ఆత్మహత్య



**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ పట్టణంలోని బతుకమ్మ చెరువు బాట సమీపంలో ఓ యువకుడు రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చందనపల్లి గ్రామానికి చెందిన కోరదల శివమణి (20) అనే యువకుడు ఇటీవల అగ్రికల్చర్ బిఎస్సిలో సీటు రావడంతో తన చదువులు కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పుల కోసం తల్లిదండ్రులు ప్రయత్నాలు చేస్తున్నా తన తల్లిదండ్రులను ఇబ్బందులు పెట్టలేక మనస్థాపానికి గురై తన తండ్రికి ఫోన్ చేసి రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. దీనిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## భూగర్భజలాలు పెంచాలి

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ప్రతి ఒక్కరు తమ నివాసం, పరిశ్రమ, సంస్థల్లో, విద్యాలయాల్లో, నూతన నిర్మాణాల్లో ఇంకుడు గుంతలు నిర్మించి భూగర్భజలాల పెంపుకు కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో రెండు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు భూగర్భజలాలు లేకుండా ఇబ్బందులు పడిన విషయం అందరు అనుభవించిందేనని అన్నారు. నూతన భవనాల నిర్మాణ సమయంలో ఇంకుడు గుంత ఉంటేనే అనుమతిస్తామన్నారు. ఆయన వెంట శానిటరి ఇన్స్పెక్టర్ వెంకటరమణ ఉన్నారు.

## బజారును బాగుచేయాలంటూ కాలనీవాసుల మొర



**ప్రజాపక్షం/నాంపల్లి :** మండల పరిధిలోని మల్లపురాజుపల్లి గ్రామంలో చిన్నపాటి వర్షానికి గుంతల మయంగా బజార్లు మారుతున్నాయని వర్షం వచ్చిన ప్రతి సారి బురదలో గడపాల్సి వస్తుందని గత సంవత్సరం నుండి చెబుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోక వర్షం వచ్చినప్పుడు నీరు నిల్వ ఉండి బురదగా మారి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, నీరు నిల్వ ఉండడంతో దోమలు, ఈగలు పెరగడంతో జబ్బులతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు బజార్‌ను బాగుచేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన కౌన్సిలర్



**ప్రజాపక్షం/చండూరు :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో చండూరు మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన 1వ వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కౌన్సిలర్ కోడి వెంకన్న శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చండూరు మండల మాజీ అధ్యక్షుడు కోడి గిరిబాబు పాల్గొన్నారు.

## నీట్ సాధించిన భవాని ప్రసాద్‌కు సిపిఐ నేతల సన్మానం



**ప్రజాపక్షం/డిండి :** ఆల్ ఇండియా నీట్ పరీక్షలో 720 మార్కులకు 552 మార్కులు సాధించిన భయ్యా వెంకటయ్య రమాదేవి దంపతుల కుమారుడు భయ్యా భవాని ప్రసాద్ ను శుక్రవారం తౌక్లాపూర్ గ్రామంలోని వారి నివాసంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు గోరటి వెంకటయ్యలు శాలువా, పూలమాలలతో భవాని ప్రసాద్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బాగా చదవి తల్లితండ్రులకు తౌక్లాపూర్ గ్రామానికి, గుండ్లపల్లి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి, సహాయ కార్యదర్శి శ్రీను, అల్లయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌శాఖలో ప్రైవేట్ వ్యక్తిని తొలగించాలని వినతి



ప్రజాపక్షం/చింతలపాలెం : మండల కేంద్రంలోని విద్యుత్‌శాఖలో పెత్తనం చెలాయిస్తున్న ప్రైవేట్ వ్యక్తి అయిన షేక్ మస్తాన్‌ను విధుల నుండి తొలగించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపం చాయతీ కార్యాలయం వద్ద విద్యుత్ ఏడి ఇ.వెంకన్నకు నెమ్మాజు వెంకటేశ్వరచారి వినతిపత్రాన్ని అందచే శారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరచారి మాట్లాడుతూ తన పేరు మీద ఉన్న విద్యుత్ సర్వీస్‌నెంబర్ 1563 కేటగిరి 2 కింద గల దుకాణం అద్దెకు ఇవ్వడం జరి గిందని,ఈ సర్వీస్ నెంబర్‌కు ప్రతి నెల రెగ్యులర్‌గా విద్యుత్ బిల్లు రూ.3వేల నుండి 3500ల వస్తుంద న్నారు.ఏప్రిల్ నెలలో రూ.917 బిల్లు రావడంతో అను మానం వచ్చి విచారణ చేయడంతో సదరు ప్రైవేట్ వ్యక్తి అయిన మస్తాన్ తన షాపులో అద్దెకు ఉంటున్న వ్యక్తితో కుమ్మకై 300 యూనిట్లు తక్కువగా తీయడం జరిగిందన్నారు.ఈ విషయంపై విద్యుత్ అసిస్టెంట్ లైన్‌మెన్ నాగరాజు,విద్యుత్ లైన్‌మెన్ రమణారెడ్డి,ఏఈ హరికకు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలి పారు.వెంటనే వారు స్పందించి మొదట విద్యుత్ బిల్లు కొట్టిన రూ.917 విద్యుత్ బిల్లు ఆన్‌లైన్‌లో డిలిట్ చేయించి కొత్తగా మళ్లీ రీడింగ్ తీస్తే విద్యుత్ బిల్లు రూ.3961 వచ్చిందన్నారు.ఈ విధంగా సదరు ప్రైవేట్ వ్యక్తి తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు ఒక రకంగా మిగతా వాళ్లకు మరొక రకంగా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని ఆయన అన్నారు. వినతిపత్రం అందచేసిన కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## నరసింహారెడ్డికి నివాళులర్పించిన ఆర్‌డిఆర్

ప్రజాపక్షం/చివ్వెంల : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామిడి రమేష్ రెడ్డి తండ్రి దామిడి నర్సింహ్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం మండలంలోని బీబిగూడెంలో జరిగిన దశదిన కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డిలు నర్సింహ్మారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర నాయకులు వేణా రెడ్డి, పెండెం కృష్ణ, నాయకులు మద్ది చంద్రారెడ్డి, ఎంపిటిసి దామిడి శ్రీను, సానబోయిన సుధాకర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు కూలిన చెట్టు

ప్రజాపక్షం/మునగాల : ఈదురుగాలులతో ఓ పూరి గుడిసె ఇంటిపై చెట్టు పడి ఇల్లు ధ్వంసమైన సంఘటన గురువారం రాత్రి మండలం లోని బరాఖాత్‌గూడెం గ్రామంలో చోటుచేసుకుంది.ఇంటి యజమాని కత్తి హుస్సేన్ తెలిపిన వివరాల ప్రకారం ఈదురు గాలులకు ఇంటిపై చెట్టు పడటంతో ఇల్లు ధ్వంసమైందని, కొద్దోగొప్పో నగదును కూడబె ట్టుకుని చిన్నగది వేసుకుంటే అది కాస్త ధ్వంస మైందని ఆవేదన వ్యక్తం చేశారు.కాగా చెట్టు ఇంటి మీద పడ్డ సమయంలో ఎవరూ లేకపోవ డంతో ఎటువంటి ప్రాణనష్టం జరగ లేదన్నారు.ఈదురుగాలులకు ఇల్లు ధ్వంసమైన హుస్సేన్ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు రాజకీయ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

## అంగన్‌వాడీలో బడిబాట కార్యక్రమం

ప్రజాపక్షం/నాంపల్లి : మండల పరిధి లోని శర్బాపురం గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరిని అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం తో కూడిన బోజన సదుపాయాలు, ఆట పాట లతో విద్యా మరియు శారీరక మానసిక వృద్ధి చెందుతారని తగు సూచనలు చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి యూనిఫాం కూడా ఇవ్వడం జరుగుతుం దని ప్రతి ఒక్కు మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయా లని తల్లులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో తల్లులు, పిల్లలు, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఖుప్రాయపల్లిలో బడిబాట

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): మండ లంలోని ఖుప్రాయపల్లిలో బడిబాట కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు దడివేల్లి వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అన్ని రకాల సౌకర్యాలు పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తుం దని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జితేందర్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల యువజన కాంగ్రెస్ నాయకుడు విప్పల పల్లి జితేందర్ యాదవ్ జన్మదిన వేడుక లను శుక్రవారం మండల కేంద్రంలోని మన కార్యాలయం మనందరి కార్యాల యంలో ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జితేందర్‌కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి ఆయనతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ్యానాయక్, సురేందర్‌రెడ్డి, అశ్విన్ రెడ్డి, దాసరి యాదగిరి, రవినాయక్, పంది వెంకులు, సాలయ్య, వెంకట్‌రెడ్డి, రమేష్, మల్లేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసులు సత్వర పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : అదనపు జిల్లా న్యాయస్థా నంలో పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని హుజూర్‌నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్యాంశ్రీ న్యాయవాదులను కోరారు.శుక్రవారం ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించిం తరం మొదటిసారిగా స్థానిక కోర్టుకు వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శాలువా, పూలమాలలు,బొకేలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీర్ఘకా లంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. బాధితులకు సత్వర న్యాయం అందించడానికి న్యాయవాదులు తమతో కలసి రావాలని ఆమె కోరారు. న్యాయస్థానంలో మౌలిక సదుపా యాల ఏర్పాటు,సిబ్బంది కొరత తదితర ఏమైనా సమస్య లుంటే తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. తనకు స్వాగతం పలికిన న్యాయవాదులకు ఆమె కృతజ్ఞతలు తెలి యజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రాంరెడ్డి,జక్కుల వీరయ్య,న్యాయ వాదులు నారపరాజు శ్రీనివాసరావు,చనగాని యాద గిరి,అంబటి శ్రీనివాసరెడ్డి, రవికుమార్, రేణుకా దేవి, రమాదేవి, శ్రీలక్ష్మీ, చల్లా కృష్ణయ్య, కుక్కడపు సైదులు, నారాయణరెడ్డి, నగేష్ రాథోడ్, కొట్టు సురేష్, చక్రాల వెంకటేశ్వర్లు, పసుపులేటి వీరు,సైదా హుస్సేన్, సురేష్‌నా యక్, శంకర్‌నాయక్, వెంకటేష్‌నాయక్,ఉప్పల గోపాల కృష్ణమూర్తి, ఎం.ఎస్ రాఘవరావు, రమణారెడ్డి, అంజయ్య, చనగాని మహేష్, నవీన్, సీనియర్, జూని యర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యానగర్‌లో ర్యాంపుల తొలగింపు



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : నిబంధనలకు విరు ద్ధంగా రోడ్డుపై నిర్మించిన ర్యాంపులు నిర్మించారంటూ మున్సిపల్ అధికారులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో డాక్టర్ ఊర రాంమూర్తి యాదవ్‌కు చెందిన భవనం వద్ద వాటిని తొలగించారు. ఈ విషయమై మున్సి పల్ అధికారులను ప్రశ్నించగా నిత్యం రద్దీగా ఉంటే విద్యానగర్‌లో రోడ్లు ఇరుకుగా ఉన్నాయని, దీనికితోడు భవన నిర్మాణదారుడు ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి సెట్‌బ్యాక్ కాకుండా రోడ్డుపైకి వచ్చి ర్యాంపులు నిర్మించ డంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడు తున్నారని చెప్పారు. డాక్టర్ రాంమూర్తి యాదవ్ భవనం ఇరువైపుల పెద్ద పెద్ద ర్యాంపులు నిర్మించడం జరిగిందని వాటిని తొలగించాలని గతంలో తాము అనేక చెప్పడంతో పాటు నోటీసు కూడా ఇచ్చినట్లు తెలిపారు. నోటీసును పట్టించుకోకపోవడంతో వాటిని తొలగించినట్లు చెప్పారు.

### ఎవరులేని సమయంలో ర్యాంపులు తొలగించారు : డాక్టర్ రాంమూర్తి యాదవ్

తాము ఎవరు లేని సమయంలో మున్సిపల్ అధికారులు తమ భవనానికి సంబంధించిన ర్యాంపులను కూల్చివేశారని డాక్టర్ రాంమూర్తి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను 15 సంవత్సరాల క్రితం భవనాన్ని నిర్మించినట్లు చెప్పారు. దీని వల్ల ఇన్ని రోజులు లేని ఇబ్బందులు ఇప్పుడే వచ్చాయని ప్రశ్నించారు. తమకు మూడు నోటీసులు ఇవ్వాల్సి ఉండగా కేవలం ఒక్క నోటీసు మాత్రమే ఇచ్చి తొలగిం చడం సరైంది కాదన్నారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతను విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : వరంగల్‌లో జూలై 7న జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌సి వర్గీకరణ సాధనకై గత 30 సంవత్సరాలుగా మందకృష్ణమాదిగ సారధ్యంలో అలుపె రగని పోరాటం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 6 నుండి జూలై 7 వరకు గ్రామ, మండల, జిల్లా కమిటీలను పునర్నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. బిజెపికి ఎంఆర్‌పి ఎస్ మద్దతు ఇవ్వడంతో రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో విజయం సాధించారని గుర్తు చేశారు. ఎంఆర్‌పిఎస్ ఆవి ర్భవ దినోత్సవం సందర్భంగా జూలై 7న వరంగల్‌లో నిర్వహించే కవాతుకు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి, ఆంజనే యులు, బోడ శ్రీరాములు, ఏపూరి రాజు, పుట్టల మల్లేష్, శ్రీనివాస్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ శిక్షణతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు

ప్రజాపక్షం/కోదాడ : టాస్క్ శిక్షణతో బిటెక్ విద్యార్థులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కలుగుతాయని కిట్స్ మహిళా ఇంజనీ రింగ్ కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైర క్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జునరావులు అన్నారు. శుక్రవారం కిట్స్ ఇంజ నీరింగ్ కళాశాలలో టాస్క్ శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లా డారు. విద్యార్థుల్లో నైపుణ్యత కోసం కళాశాల యజమాన్యం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ గాంధీ మాట్లా డుతూ బిటెక్ విద్యార్థులకు పైథాన్, డిజాంగ్‌పై ప్రత్యేక శిక్షణ ఉన్నత లక్ష్యాల సాధనకు ఎంతో దోహదపడుతుందన్నారు.కళాశాల యజ మాన్యం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలన్నారు.టాస్క్ ట్రైనర్ రాకేష్ విద్యార్థులకు ప్రోగ్రాంపై అవగా హన కల్పించారు. కార్యక్రమంలో ఏవో కృష్ణారావు, హెచ్‌వో డిలు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన జెడ్‌పి సిఇఒ శోభారాణి



ప్రజాపక్షం/రామన్నపేట : మండలంలోని దుబ్బాక ప్రాథమిక పాఠశాలను అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో భాగంగా జడ్పీ సీఈవో శోభారాణి పరిశీ లించారు. అదేవధంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్ల లందరు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలో మొక్కలను నాటి భావిత రాలకు ఉపయోగకరంగా విద్యార్థులు మొక్కలను నాటాలన్నారు. ఎంపీడీవో యాకుబ్‌నాయక్, ఏపీవో వెంకన్న, మండల నోడల్ అధికారి గవ్వా జ్యోతి, ఏఈ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు ఉయ్యాల భిక్షం, ఏఏపీసీ చైర్మన్ తుమ్మల పల్లవి, పంచాయతీ సెక్రటరీ పవన్‌కు మార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ప్రజాపక్షం/మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యా ర్థులకు నాణ్యమైన విద్య లభి స్తుందని 35వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశం కర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా 35వ వార్డులో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వ హించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్య మైన విద్యతపాటు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ నెల 1న జెడ్పి సర్వసభ్య సమావేశం

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : ఈనెల 1వ తేదీన భువనగిరిలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయములో ఉదయం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి యం.శోభారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పిటిసి సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు సకాలంలో సమావేశమునకు హాజరు కావాలని కోరారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



ప్రజాపక్షం/ఆలేరు : బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని పాఠశాలలో జరిగే పనులు 90 శాతం పూర్తి అయినవి పూర్తికాని 10 శాతం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు అన్నారు. ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి లక్ష్మి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్యామసుందరి, రామచంద్రయ్య, ఏపిఎం మీనా, చైర్మన్లు సంతోష, మాధవి, జ్యోతి, కవిత, పద్మ, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, సరోజ, పాల్గొన్నారు.

# బిట్టు డిజిటల్ ప్రింటింగ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ప్రజాపక్షం/ఆలేరు : కృషి పట్టుదలతో పనిచేసినప్పుడే వ్యాపార రంగంలో రాణిస్తారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు లోని ఏక శిలా స్కూలుకు వెళ్లే దారి పక్కన శుక్రవారం బిట్టు డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్‌ని ప్రారంభించి మాట్లాడారు. ఉద్యోగాలు రాలేదని యువత నిరాశపడకుండా స్వంత కాళ్లపై నిలబడేందుకు స్వయం ఉపాధి ద్వారా మార్కెట్లో ఉన్న అవకాశాలు అందిపుచ్చుకొని వృద్ధిలోకి రావాలన్నారు. బిట్టు డిజిటల్ ప్రింటింగ్ ప్రెస్ యజమాని పాకాల దీక్షిత్ పాల్ ను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, ఏండే రీఛార్డ్ కట్టగముల సాగర్ రెడ్డి, నీలం వెంకటస్వామి, ముదిగొండ శ్రీకాంత్, ఎండి.బాబా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించేలా చూడాలి

ప్రజాపక్షం/తుర్కపల్లి: ప్రయివేటు పాఠశాలల్లో చదివే పిల్లలను ప్రభుత్వ పాటశాల్లోనే చదివించేలా చూడాలని జిల్లా సిఎంఓ పెసరు లింగారెడ్డి తెలియచేశారు. తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఆయన ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి మంజుల, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# జెసిజె మోడల్‌టెస్ట్‌ను విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/ రామన్నపేట : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి మోడల్ టెస్టును ఈనెల 9 న ఉదయం 10గంటలకు హైద్రాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి అంబేద్కర్ లా కళాశాలలో నిర్వహించనున్నందున శుక్రవారం మండల కేంద్రంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో అధ్యక్షుడు ఎండి.మజీద్, సీనియర్ అడ్వకేట్ జినుకల ప్రభాకర్‌లు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నైపుణ్యం, ఆసక్తి కలిగిన న్యాయవాదులందరు ఈ మోడల్ టెస్ట్ రాయడం ద్వారా అనుభవం ఏర్పడుతుందని, రాబోయే కాలంలో జూనియర్ సివిల్ జడ్జి పోస్టులను కూడా సొంతం చేసుకోవచ్చని వారు అన్నారు. జగతయ్య, యాదయ్య, శ్రవణ్‌కుమార్, దినేష్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

# గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షకు సర్వం సిద్ధం

ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి : జూన్ 9 న నిర్వహించనున్న గ్రూపు1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది.ఆదివారం 10:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే పరీక్షలకు జిల్లాలో మొత్తం 16899 మంది అభ్యర్థులు గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షలను రాయనున్నారు.వారి కోసం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు నిర్వహించే రోజున అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 వ సెక్షన్ విధించి .పోలీస్ ల ద్వారా అవసరమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.పరీక్ష కేంద్రాలకు 3 కిలో మీటర్ల పరిధిలో జీరాక్స్ కేంద్రాలను మూసివేసేలా చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీ ద్వారా పరిశుభ్రత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆర్టీసి ద్వారా అవసరమైనన్ని బస్సులను నడపనున్నారు. అంతేకాక అభ్యర్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఫ్రీక్వెన్సీ సైతం పెంచనున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్ని కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు ఏర్పాటు చేస్తు పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు.

# జూలై 7న వరంగల్ లో మాదిగల ఆత్మగౌరవ కవాత్



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ఎంఆర్‌పిఎస్ ఆవిర్భవించి జూలై 7 నాటికి 30 సంవత్సరాలు అవుతున్నందున ఎంఆర్‌పిఎస్ 30వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం కోసం మందకృష్ణ మాదిగ జన్మించిన వరంగల్ గడ్డపై లక్షలాదిమంది మాదిగ యువకులతో మాదిగల ఆత్మగౌరవ కవాతును నిర్వహించనున్నట్లు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ తెలిపారు. ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఇందుకోసం తక్షణమే ప్రతి నాయకుడు పూర్తి సమయం వెచ్చించి గ్రామ కేంద్రాల నుంచి జిల్లా కేంద్రం వరకు పెద్ద ఎత్తున సన్నాహక కవాత్‌లను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, నాయకులు మచ్చ ఏడుకొండలు, మేడి శంకర్, కొమిరే స్వామి, మడుపు శ్రీనివాస్, బొజ్జ చిన్న, పోలేని యాదయ్య, కురుపాటి కమలమ్మ, పెరిక శ్రీనివాసులు, కొత్త వెంకన్న, కందుల మోహన్, దుబ్బ సత్యనారాయణ, సంద్ర నాగరాజు, దైద రవి, మాసారం వెంకన్న, తరి ఏడుకొండలు పాల్గొన్నారు.

# తుక్కాపురంలో రెండు ఇండ్లలో చోరీ

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : మండలంలోని తుక్కాపురం గ్రామంలో రెండు ఇండ్లలో చోరీ జరిగిన సంఘటన శుక్రవారం తెలుగులోకి వచ్చింది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన గోపగాని ప్రసన్న ఆరవ తేదిన రాత్రి రోజులాగే రాత్రి సమయంలో తమ ఇంటికి గడియ వేసుకుని నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ప్రసన్నకు మెలుకువ వచ్చి నిద్ర లేచి చూడగా తమ ఇంట్లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి నిలబడి ఉన్నాడు. వెంటనే అతన్ని గమనించిన ఆమె బయాందోళనకు గురై కేకలు వేసింది. గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న 4 తులాల బంగారు పుస్తెల తాడు, మరొక తులంనర తాడును అపహరించుకుని పోయాడు. ఆమె తమ ఇంట్లో ఉన్న డ్రెసింగ్ టేబసింగ్ తెరిచి చూడగా అందులో ఉన్న ఐదు తులా వెండి, కాళ్ల పట్టీలు, చెవి రింగులు అపహరించుకుపోయినట్లు తెలిపారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన జనగాం చంద్రశేఖర్ రోజులాగే గురువారం రాత్రి కూడా తమ ఇంటికి గడియ పెట్టి పడుకున్నారు. ఉదయం లేచి చూసేసరికి తమ ఇంట్లో ఉండాల్సిన బీరువా కనబడలేదు. వెంటనే చుట్టు పక్కన వెతుకగా ఇంటికి 300 మీటర్ల దూరంలో తమ బీరువా తెరిచి అందులో ఉన్న వస్తువులు చిందర వందరగా పడేసి కనిపించాయి. బీరువాలో ఉన్న తులం బంగారం, చెవి కమ్మలు, రెండు తులాల బంగారం చైను, 22 తులాల వెండి, కాళ్ల పట్టీలు కనిపించలేదు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి బీరువాను అపహరించారని తెలిపారు. విచారణ చేసి తమకు న్యాయం చేయాలని పోలీసులకు విచారణ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించేలా చూడాలి



ప్రజాపక్షం/తుర్కపల్లి : ప్రయివేటు పాఠశాలల్లో చదివే పిల్లలను ప్రభుత్వ పాటశాల్లోనే చదివించేలా చూడాలని జిల్లా సిఎంఓ పెసరు లింగారెడ్డి తెలియచేశారు. తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఆయన ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాటశాలల కమిటీ చైర్మన్‌ల సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుశాతాన్ని పెంచాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి మౌలిక వసతుల గూర్చి, అనుభవం కలిగిన ఉపాధ్యాయుల గురించి వివరిస్తూ పిల్లను ప్రభుత్వ పాటశాల్లోనే చదివించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి మంజుల, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# 11న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాపక్షం/భువనగిరి : ఈనెల 11వ తేదీ మంగళవారం, ఉదయం 1030 గంటలకు జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయములో సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి యం.శోభారాణి శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు సకాలంలో సమావేశమునకు హాజరు కావాలని ప్రకటనలో కోరారు.

# ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన జడ్పీ సీఈవో శోభారాణి



ప్రజాపక్షం/ రామన్నపేట: మండలంలోని దుబ్బాక ప్రాథమిక పాఠశాలను అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో భాగంగా జడ్పీ సీఈవో శోభారాణి పరిశీలించారు. అదేవిధంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలందరు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలో మొక్కలను నాటి భావితరాలకు ఉపయోగకరంగా విద్యార్థులు మొక్కలను నాటాలన్నారు. ఎంపీడీవో యాకుబ్‌నాయక్, ఏపీవో వెంకన్న, మండల నోడల్ అధికారి గన్నా జ్యోతి, ఏఈ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు ఉయ్యాల భిక్షం, ఏఏపీసీ చైర్మన్ తుమ్మల పల్లవి, పంచాయతీ సెక్రటరీ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవరోజు గంగోరిగూడెంలో బడిబాట



ప్రజాపక్షం/మునుగోడు : బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడంతో పాటు ప్రభుత్వ బడులలో నమోదు సంఖ్య పెంచేందుకు గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు సహకరించాలని గంగోరిగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండవ రోజు గ్రామంలో బడి పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి బడిబాట కార్యక్రమం చేపట్టి ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్ళి చదువుకునే పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం బడిబాట ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బత్తిని భాస్కర్, ఏఏపిసి చైర్మన్ ఈర్ల పార్వతమ్మ, అంగన్వాడీ కార్యకర్త గోపగాని మంజుల, గ్రామ మాజీ సర్పంచ్ పానుగంటి పారిజాత, బడి ఈడు పిల్లలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లి శివారులో ఉన్న స్మశానవాటిక నిర్మాణం నత్తనడకన జరుగుతున్నాయని, వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని శుక్రవారం ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా పగడాల శివ మాట్లాడుతూ విడుదలైన నిధులను అధికారులు ప్రజాప్రతినిధులు అక్రమంగా కాజేసి, స్మశానవాటిక నిర్మాణాన్ని మరిచారని, స్నానపు గదులు, నీటి సదుపాయం లేక అంత్యక్రియలకు వచ్చిన ప్రజలు ముఖ్యంగా ఆడవాళ్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అంత్యక్రియల సమయంలో ప్రత్యేక ఏర్పాట్లు లేక నానా అవస్థలు పడుతున్నారని నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరిబాబు, అశోక్, సాయి, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.